# పీజీఈసెట్ రిజిస్ట్రేషన్ గడువు పెంపు

ఈనాడు, హైదరాబాద్: పీజీఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఎం.టెక్, ఎం.ఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ గడువు గురువారంతో ముగియగా.. ఈ నెల 16 వరకు పొడిగించినట్లు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చుని, 26న సీట్లు కేటాయిస్తామన్నారు.